# పాలకుర్తి వాణి

మన పల్లె.. మన ముచ్చట్లు

సంపుటి : 01 | సంచిక : 249 | వరంగల్ | గురువారం, 02 జులై 2026 | పేజీలు : 02


## కళాశాలను సందర్శించిన మున్సిపల్ చైర్మన్

**పాలకుర్తి వాణి, స్టేషన్ ఘన్‌పూర్ :** ఘనపూర్ స్టేషన్ మున్సిపాలిటీ లోని ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాలను మున్సిపల్ చైర్మన్ తాటికొండ. వినయ్ కుమార్ సందర్శించారు. ప్రిన్సిపాల్ తో మాట్లాడుతూ కళాశాల లోని సమస్యలు తెలుసుకొని వాటిని త్వరలోనే పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు.







# విద్యతోనే మంచి భవిష్యత్

- మధ్యాహ్న భోజన నాణ్యతపై ప్రత్యేక దృష్టి
- కలెక్టర్ సందీప్ కుమార్ ఝా

**జనగామ, పాలకుర్తి వాణి:** విద్యార్థుల సమగ్ర అభివృద్ధికి విద్యా ప్రమాణాల పెంపుతో పాటు పరిశుభ్రమైన పాఠశాల వాతావరణం, క్రీడా సదుపాయాలు, ప్రయోగశాలల అభివృద్ధిపై ప్రత్యేక దృష్టి సారించాలని జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా అధికారులను ఆదేశించారు. బుధవారం రఘునాథపల్లి కేజీబీవీ పాఠశాలను, అలాగే ఖిలాషాపూర్ గల జెడ్పీ హెచ్ ఎస్ పాఠశాలలను కలెక్టర్ సందర్శించారు. అన్ అకాడమీ తరగతులను ప్రారంభించి, విద్యార్థులకు గణితం కి సంబందించిన కొన్ని లెక్కలని కలెక్టర్ స్వయంగా సులభమైన పద్ధతి లో నేర్పించారు. విద్యార్థులు బాగా చదివి కేరిర్ లో బాగా సెటిల్ అవ్వాలని, తల్లిదండ్రులకి మంచి పేరు తేవాలన్నారు. బడుల ప్రాంగణాన్ని కలెక్టర్ పరిశీలించి శుభ్రమైన మధ్యాహ్న భోజనం అందించాలని సూచించారు.



## వివాహ వేడుకల్లో పూర్వ విద్యార్థుల సందడి

**పాలకుర్తి వాణి, తొర్రూరు :** 1986 87 సంవత్సరానికి పూర్వ విద్యార్థులు వివాహ వేడుకల్లో సందడి చేశారు. మహబూబాద్ జిల్లా తొర్రూరు రెడ్డి ఫంక్షన్ హాల్ లో తోటి క్లాస్మెంటు లీలాదేవి కుమారుడు వివాహ వేడుకలకు క్లాస్మేట్ బృందం హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు.




WANTED

విలేకరులు కావలెను

పాలకుర్తి వాణి దినపత్రికలో పనిచేయుటకు జిల్లా స్టాఫర్లు, మండల విలేకరులు కావలెను. తెలుగు భాషపై పట్టు, ప్రజా సమస్యలు, సమకాలీన రాజకీయాలపై అవగాహన ఉండి.. రాయగల వారికి ఇదే మా ఆహ్వానం..

9866366702, 9963261745







# ఉద్యోగాలు అందుబాటులో ఉండాలి

**ఎమ్మెల్యే కడియం శ్రీహరి**

**పాలకుర్తి వాణి, స్టేషన్‌ఘన్‌పూర్ :** స్టేషన్ ఘనపూర్ పట్టణ కేంద్రంలోని మున్సిపల్ కార్యాలయంలో మున్సిపల్ చైర్మన్ తాటికొండ వినయ్ కుమార్ అధ్యక్షతన నిర్వహించిన స్టేషన్ ఘనపూర్ మున్సిపాలిటీ 4వ సాధారణ సర్వ సభ్య సమావేశానికి ఎమ్మెల్యే కడియం శ్రీహరి హాజరయ్యారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే కడియం శ్రీహరి మాట్లాడుతూ వర్షాకాలం నేపథ్యంలో మున్సిపాలిటీలో కమిషనర్ నుండి కింది స్థాయి సిబ్బంది ప్రతీ ఒక్కరూ అందుబాటులో ఉండాలని సూచించారు. పారిశుధ్య పనులపై ప్రత్యేక దృష్టి పెట్టాలని, మున్సిపాలిటీ పరిధిలోని ఎక్కడా వర్షపు నీరు, మురుగు నీరు నిల్వ ఉండకుండా చూసుకోవలాని తెలిపారు. కాలనీలలోని ఖాళీ స్థలాలలో గడ్డి, చెట్ల పొదలు, శిథిలావస్థలో ఉన్న ఇళ్లను తొలగించాలని చెప్పారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ తాటికొండ వినయ్ కుమార్, కమిషనర్ రాధాకృష్ణ, వైస్ చైర్మన్ నీల రాజమ్మ, కౌన్సిలర్లు, కో ఆప్షన్ సభ్యులు, మున్సిపల్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.




# పాలకుర్తి ఉన్నత పాఠశాలలో 'కిడ్డీ బ్యాంక్'

**పాలకుర్తి టౌన్, పాలకుర్తి వాణి:** విద్యార్థుల్లో చిన్నతనం నుంచే ఆర్థిక క్రమశిక్షణ, పొదుపు అలవాట్లను పెంపొందించడమే లక్ష్యంగా పాలకుర్తి ఉన్నత పాఠశాలలో ఓ వినూత్నమైన కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు. ఉపాధ్యాయులు, విద్యార్థులు సంయుక్తంగా 'కిడ్డీ బ్యాంక్' సౌకర్యాన్ని ఏర్పాటు చేసి ప్రారంభించారు. Hm శోభారాణి మాట్లాడుతూ.. నేటి పిల్లలే రేపటి పౌరులని, చదువుతో పాటు వారికి జీవితంలో ఉపయోగపడే మంచి అలవాట్లను నేర్పించడం ఉపాధ్యాయులుగా తమ బాధ్యతన్నారు. ఈ కిడ్డీ బ్యాంక్ విద్యార్థులు జంక్ ఫుడ్, ఇతర అనవసర వస్తువులపై పెట్టే ఖర్చులను తగ్గించుకుని, తమకు వీలైనప్పుడు రోజుకు కేవలం 10 రూపాయల చొప్పున చేసుకోవచ్చని వివరించారు. ఉపాధ్యాయులు రమేష్ బలరాం నాయక్ తదితరులు పాల్గొన్నారు.

# 4న దొడ్డి కొమురయ్య 80వ వర్ధంతి

**పాలకుర్తి వాణి, జనగామ :** గొర్రెల మేకల పెంపకందార్ల సంఘం (GMPS) జనగామ జిల్లా కమిటీ విస్తృతస్థాయి సమావేశం జిల్లా అధ్యక్షులు మోటే దేవేందర్ అధ్యక్షతన జరిగింది. జిల్లా కార్యదర్శి కన్నెబోయిన బాలరాజు మాట్లాడుతూ జూలై 4న తెలంగాణ సాయుధ పోరాట యోధుడు దొడ్డి కొమురయ్య 80వ వర్ధంతి ని అన్ని గ్రామాలు, మండలాల్లో ఘనంగా నిర్వహించాలని అన్నారు. ఈ సమావేశంలో సంఘం జిల్లా గౌరవ అధ్యక్షులు సాదం రమేష్, జిల్లా ఉపాధ్యక్షులు గుండా వెంకటయ్య, మేకల మల్లేశం, కర్రె కృష్ణ, మోటిక తిరుపతయ్య, బొమ్మెరబోయన శివకుమార్, గూడెల్లి కొమురయ్య, మోటే నరేందర్ తదితరులు పాల్గొన్నారు.





# పోగు శ్రీనివాస్‌కు ఘన సన్మానం

**పాలకుర్తి వాణి, పాలకుర్తి :** పాలకుర్తి మండల కాంగ్రెస్ పార్టీ నూతన అధ్యక్షుడిగా నియమితులైన పోగు శ్రీనివాస్‌ను హనుమకొండలోని తన కార్యాలయంలో డాక్టర్ మేడారపు సుధాకర్ మర్యాదపూర్వకంగా ఆహ్వానించారు.ఈ సందర్భంగా పాలకుర్తి బ్లాక్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు రాపాక సత్యనారాయణ, జిల్లా కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి ఎండీ మదార్, మాజీ దేవస్థాన కమిటీ చైర్మన్ చిలువేరు కృష్ణమూర్తి, చెన్నూర్ సర్పంచ్ కారుపోతుల శ్రీనివాస్ గౌడ్ , మాజీ జడ్పీటీసీ గణేష్, ఎండీ సలీంలతో కలిసి పోగు శ్రీనివాస్‌కు శాలువా కప్పి ఘనంగా సత్కరించారు.



# ప్రజా సేవాలో నిరంతరం కొనసాగాలి

**పాలకుర్తి వాణి, పాలకుర్తి :** (బీజేపీ) రాష్ట్ర అధ్యక్షులు 'నారపురాజు రాంచందర్ రావు పదవీ బాధ్యతలు చేపట్టి విజయవంతంగా ఏడాది పూర్తయిన సందర్భంగా వారి ప్రజా సేవా నిరంతరం కొనసాగాలని కోరుకుంటూ బీజేపీ ఎండోమెంట్ సెల్ రాష్ట్ర కన్వీనర్ అన్నావజ్జుల సూర్య ప్రకాష్ ఆద్వర్యంలో పాలకుర్తి శ్రీ' సోమేశ్వర లక్ష్మీనరసింహస్వామి దేవస్థానము లోని ఛండికా మాత ఆలయం వద్ద నవగ్రహా సహిత లక్ష్మి గణపతి హోమం నిర్వహించారు .ఈ కార్యక్రమం లో బీజేపీ ఎండోమెంట్ సెల్ రాష్ట్ర జాయింట్ కన్వీనర్ నిరంజన్ ధేశాయ్, సుధాకర్ శర్మ,అడ్వైజర్ మణిదీప్,రమారంగా, వెంకట్రాం రెడ్డి, దేవి ప్రసాద్,ఫణిభూషన్, జిల్లా ఉపాధ్యక్షులు పల్లె కుమార్, జిల్లా కార్యదర్శి దుంపల సంపత్, ఎండోమెంట్ సెల్ జిల్లా కన్వీనర్ ఈర్ల రాజు,జాయింట్ కన్వీనర్ భాషిపాక సుధాకర్,బుర్ర తిరుపతి, ఎస్టీ మోర్చా జిల్లా అధ్యక్షుడు లకావత్ రవి నాయక్, వరంగల్ జిల్లా కన్వీనర్ మడిపల్లి నాగరాజు గౌడ్,గోనె అమరేందర్, నరసింహ చారి, మూడు అన్వేష్, పాలకుర్తి సోమశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

# డాక్టర్ రాహుల్ రెడ్డికి సన్మానం

**పాలకుర్తి వాణి, పాలకుర్తి :** జాతీయ డాక్టర్స్ డే సందర్భంగా పాలకుర్తి మండలం ముత్తారం గ్రామానికి చెందిన యువ వైద్యుడు డాక్టర్ కల్వల రాహుల్ రెడ్డిని లయన్స్ క్లబ్ ముత్తారం ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో లయన్స్ క్లబ్ ముత్తారం అధ్యక్షుడు మంచినీళ్లు విష్ణువర్ధన్ రెడ్డి, లయన్స్ క్లబ్ కార్యదర్శి చింతకింది ఉపేందర్, ఉపాధ్యక్షుడు కూనూరు కుమార్, క్లబ్ సభ్యులు హనుమారెడ్డి మల్లికార్జున్ రెడ్డి, వార్డు సభ్యుడు నెమలిపురి రాజు, గ్రామ పెద్ద కల్వల నరసింహారెడ్డి తదితరులు పాల్గొని డాక్టర్ రాహుల్ రెడ్డిని అభినందించారు.



# సుశీలమ్మకు నివాళులు

**పాలకుర్తి వాణి, పాలకుర్తి :** పాలకుర్తి మండల కేంద్రానికి చెందిన గూడేల్లి సుశీలమ్మ మరణించగా కాంగ్రెస్ పార్టీ మండల నాయకుడు బైరు భార్గవ్ వారి ఇంటికి వారి పార్థివదేహానికి పూలమాలవేసి నివాళులర్పించారు.



Printed and Published by **DHEERAVATH SREENU NAIK** on behalf of DHEERAVATH SREENU NAIK, Printed at SHASHI PRINTING PRESS Flat No.58675/9/6, Ashok Nagar, Kamareddy, Tela gana, 503111., Published at 4-109/3, Palakurthy, Jangaon District. Telangana , 506252, editor DHEERAVATH SREENU NAIK. Ph : **9866366702**, RNI: TGTEL/25/A2341